Raju's

# ENGLISH EASY SPEAKING Course



C.V.S.RAJU M.A., Eng. Litt., London
Associate Member of Royal Society of Teachers, London

*Raju's*

# English Easy Speaking Course

*By*

*C.V.S.Raju*

**Price : 70/-**

# ముందుమాట

ప్రపంచంలో మాట్లాడే అన్ని భాషల్లోనూ ఇంగ్లీషుకే ఎక్కువ ప్రాధాన్యత ఉంది. ఇది అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందింది. అన్ని దేశాల్లోనూ ఇంగ్లీషు మాట్లాడుతున్నారు. అయితే ఏ దేశంవారు ఆ దేశపు మాతృ భాషని ఎలా పలుకుతారో ఇంగ్లీషుని కూడా అలాగే ఉచ్చరిస్తున్నారు. వాళ్ళు ఉచ్చరించే తీరుని బట్టి వారు ఏ దేశానికి, ఏ ప్రాంతానికి చెందినవారో కూడా కనిపెట్టవచ్చు. తమిళులు ఒక విధంగా ఉచ్చరిస్తే, బెంగాలీలు ఇంకో విధంగా ఉచ్చరిస్తారు. ఆంధ్రులు మరో విధంగా ఉచ్చరిస్తారు. అసలు ఇంగ్లీషువాళ్ళే వాళ్ళ వాళ్ళ ప్రాంతాల్ని బట్టి ఉచ్చారణ చేస్తూ ఉంటారు. అయితే వారి ప్రాంతీయ “యాస”ల్ని అధ్యయనం చేసి, ఒక ప్రామాణికమైన భాషనీ, ఉచ్చారణనీ రూపొందించారు.

ఇంగ్లీషు భాషలో ఉచ్చారణకీ స్పెల్లింగ్‌కీ, (ఒకదాని తరువాత మరొక అక్ష రాన్ని కూర్చటం) తేడా ఉంది. ఉదాహరణకి "calm" అనే పదాన్ని తీసుకుందాం. దీని ఉచ్చారణ “కామ్”. కాని ఆ పదంలో ఉన్న స్పెల్లింగ్ బట్టి చూస్తే “కాల్మ్” అని పలకాలి. అంటే ఆ పదంలో ఉన్న "l" అనే అక్షరం పలకదన్న మాట. అలాగే "charishma" అనే పదాన్ని స్పెల్లింగ్ ప్రకారంచూస్తే “ఛరిష్మా” అని పలకాలి. కాని దీని ఉచ్చారణ “కరిష్మా”. ఇదే విధంగా ఇంగ్లీషు భాషలో ఇలాంటి పదాలు చాలా ఉన్నాయి. సరియైన ఉచ్చారణ పట్టుబడాలంటే B.B.C. వార్తల్ని వినాలి. ఇంగ్లీషువాళ్ళు మాట్లాడుతున్నప్పుడు వాళ్ళు ఎలా పలుకుతున్నారో జాగ్రత్తగా పరిశీలించాలి. అదేవిధంగా పలకడం అభ్యాసం చేయాలి.

ఈ పుస్తకంలో ఇంగ్లీషులో ఎలా రాయడం అనే దాని కంటే ఎలా మాట్లాడాలి అనే విషయానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎక్కువగా రాయడంలో కంటే మాట్లాడడంలోనే డిగ్రీ చదివినవాళ్ళు కూడా తడబడుతున్నారు. ఎందుకంటే, ఇంగ్లీషులో మాట్లాడే ముందు తెలుగులో వాక్యాల్ని నిర్మించుకుని, తరువాత ఇంగ్లీషులోకి అనువాదం చేసుకోవడం వల్లనే అలాంటి తడబాటు వస్తుంది. అయితే ఇంగ్లీషు అసలు తెలియని వాళ్ళకి ఎలా మాట్లాడాలో వినికిడి వల్లా, తప్పో ఒప్పో మాట్లాడుతూ ఉండడం వల్లా సాధ్యమవుతుంది. “నేను సరిగా మాట్లాడగలనో, లేదో. తప్పులు పడతాయేమో, వినేవాళ్ళు వేళాకోళం చేస్తారేమో” అనే భయంతో మాట్లాడితే తప్పకుండా తడబడతారు. “అభ్యాసం కూసు విద్య” మాట్లాడుతూ ఉంటే అదే అలవాటయిపోతుంది. ధారాళంగా మాట్లాడగలుతారు. మొదట మాట్లాడడం అంటూ వస్తే ఉచ్చారణ గురించి తరువాత ఆలోచించ వచ్చు. మన భావాల్ని ఇంగ్లీషులో చెప్పగలగడం ముందుగా నేర్చుకోవాలి.

ఇంకో సందేహం కలగొచ్చు. మాట్లాడేటప్పుడు కూడా రాసేటప్పుడులాగే గ్రామరు నియమాల ప్రకారమే మాట్లాడాలా అని. నిజానికి ఇంగ్లీషువాళ్ళే గ్రామరు నియమాల ప్రకారం మాట్లాడరు. కాబట్టి మనం చెప్పే భావం ఎదుటివాళ్ళకి అర్థ మయితే చాలు. తరువాత మాట్లాడగా, మాట్లాడగా అదే అలవాటయి పోతుంది. మాట్లాడడంలో రాటు దేరుతారు. అయితే గ్రామరు కూడా తెలియాలి. తప్పులు లేకుండా కూడా మాట్లాడడం నేర్చుకోవాలి.

# ముందుమాట

ఒక ఇంగ్లీషువాళ్ళ ఇంట్లో ఒక భారతీయ నౌకరుండేవాడు. అతనికి ఇంగ్లీషులో సరిగా మాట్లాడడం రాదు. ఒక రోజు గిన్నెలో ఉన్న పాలని పిల్లి తాగే సింది. ఈ విషయాన్ని ఆ నౌకరు యజమానికి చెప్పాలి. వచ్చీ రాని ఇంగ్లీషుతో, “మియాం, మియాం, సార్, మిల్క్, మిల్క్ సార్, డ్రింక్, డ్రింక్, సార్” అని చెప్పాడు. విషయం యజమానికి అర్థం అయింది. రాను, రాను ఇంగ్లీషువాళ్ళ కుటుంబంతో ఉండడం వల్ల అతనికి ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడడం వచ్చేసింది.

ఒక స్కూల్లో - అది ఇంగ్లీషు మీడియం స్కూలు - పిల్లలంతా ఇంగ్లీషులోనే మాట్లాడాలని నిబంధన పెట్టారు. ఒక రెండవ తరగతి విద్యార్థి హెడ్‌మాస్టరు వద్దకి ఒక కంప్లయింట్ తెచ్చాడు. ఆ అబ్బాయికి ఇంగ్లీషులో పూర్తిగా తన భావాల్ని తెలియజేయడం రాక, “దిస్ బోయ్ యీజ్ పోయింగ్ ఇసుక ఆన్ మై హెడ్, సార్” అన్నాడు. తెలుగూ, ఇంగ్లీషు కలగలిపి మాట్లాడేశాడు. అతనికి మాట్లాడాలనే కుతూహలం ఉంది. అతని భావం హెడ్మాస్టరుకి అర్థమయి చిరు నవ్వు నవ్వుకున్నాడు అతని సిన్సియారిటీని చూసి.

అయితే ఇంగ్లీషువాళ్ళు ఉచ్చరించినట్లు మనం కూడా మాట్లాడలేమా ? నిజానికి మాట్లాడలేమనే చెప్పాలి. మొదటి నుండీ వాళ్ళ గొంతూ, నాలుకా అలాంటి ఉచ్చారణకి అలవాటు పడ్డాయి. సరిగా వాళ్ళలా ఉచ్చరించ కలేక పోయినా, కనీసం వాళ్ళ ఉచ్చారణకి దగ్గరగా మాట్లాడవచ్చు. ప్రస్తుతం ఈ పుస్తకంలో “మాట్లాడడం ఎలా?” అనే విషయాన్ని గురించే ఎక్కువగా రాయడం జరిగింది. రాయడానికి సూచనలు ఇవ్వడం జరిగింది.

ఒక విషయం ఆలోచించండి. ఇంగ్లీషులో మాట్లాడాలంటే, ఇంగ్లీషు అక్షరాలు ఎలా పలుకుతాయో మొదట తెలుగులో రాసుకుని పలుకుతాము. దీనినే "transliteration" (ట్రాన్స్‌లిటరేషన్) అంటారు. ఉదాహరణకి - "How are you" అనే వాక్యాన్ని తీసుకుందాం. దీనిని తెలుగులో “హౌ ఆర్ యూ ?” అని రాసుకుని చదువు కుంటాం. అయితే ఇంగ్లీషు అక్షరాల్ని గుర్తుపడితే కదా అది "How" (హౌ) అని తెలుస్తుంది. అందువల్ల మొదట ఇంగ్లీషు అక్షరాల్ని నేర్చుకోవాలి. తరువాత పదాల్ని ఎలా పలకాలో transliterate (ట్రాన్స్‌లిటరేట్) చేసుకుంటే పలకడం వస్తుంది. "How" అనే పదంలో H, O, W అనే అక్షరాలు తెలిస్తే వాటిని transliterate (ట్రాన్స్‌లిటరేట్) చేసి ఆ పదాల్ని పలకడం నేర్చుకోవచ్చు.

ఇంగ్లీషువాళ్ళు తెలుగుభాష నేర్చుకోవాలంటే చాలా కష్టం. మాట్లాడడం అయితే వినికిడి వల్లా, అభ్యాసం వల్లా నేర్చుకుంటారు. కాని రాయడం కష్టం. ఎందుకంటే, ఒకే అక్షరాన్ని రెండు మూడు రకాలుగా పలకవచ్చు. ఉదాహరణకి - "D" (డి) అనే అక్షరాన్ని తెలుగులో “డ” గాను, “ద” గాను పలకవచ్చు. అలాగే "T" అనే అక్ష రాన్ని “ట” గాను, “త” గాను పలకవచ్చు. అలాగే ఇంగ్లీషు అక్షరాల్ని తెలుగులో రాసినా, తెలుగు అక్షరాల్ని ఇంగ్లీషులో రాసినా, అదే ఇబ్బంది కలుగుతుంది. ఈ ఉదాహరణ చూడండి. "Vadu vadistadu". ఈ వాక్యాన్ని ఎలా పలకవచ్చో చూద్దాం. తెలుగులోకి transliterate (ట్రాన్స్‌లిటరేట్) చేస్తే, “వాడు వాడిస్టాడు”; “వాడు వాడిస్తాడు”; “వాదు వాదిస్తాడు” - ఇలా చాలా రకాలుగా పలుకవలసి వస్తుంది. అయితే మాట్లాడగా, మాట్లాడగా సరిగా పలకడం తెలుస్తుంది.

అంతేకాక, ఇంగ్లీషులో ఉన్న అక్షరాలకి ఒకే ఉచ్ఛారణ కాకుండా రెండు, మూడు ఉచ్ఛారణలు కూడా ఉన్నాయనుకున్నాం కదా ? ఉదాహరణకి - "C" అనే అక్షరాన్ని తీసుకుందాం. "Call" – కాల్; Cent – సెంట్. మొదటి పదంలోని "C" ని క గాను; రెండవ పదంలో స గాను పలకాలి. అలాగే "gem" - జెమ్; gun – గన్. దీనిలో మొదటి పదంలో ఉన్న "g" ని “జ’’ గాను; రెండవ పదంలో “గ’’ గాను పలకాలి. కొన్ని పదాలలో ఉండే కొన్ని అక్షరాలు పలక కూడదు. వీటిని silent లెటర్స్ పలకని అక్షరాలు అంటారు. ఉదాహరణకి "Know" అనే పదాన్ని తీసుకుంటే, “క్నో’’ అని పలకాలి. కాని అలా పలకకూడదు. దీనిని “నో’’ అని పలకాలి. అంటే "K" అనే అక్షరం silent (సైలెంట్ - పలకకూడదు) అన్నమాట. ఇలాంటి పదాలు ఇంగ్లీషులో ఉన్నాయి. వాటిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అక్షరాల క్రమాన్ని బట్టి రాస్తే - దానినే spelling (స్పెల్లింగ్) అంటారు. వాటిని గురించి తెలుసుకోవాలి. ఇంగ్లీషు భాషలో spelling (స్పెల్లింగ్) అంటే అక్షరాల్ని బట్టి రాయడం. ఇది చాలా ఘోరంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో తెలుసుకోవలసిన విషయాలు పొందుపరచబడ్డాయి. ఇది short-cut method of speaking English. దీనిని శ్రద్ధగా చదివి ధారాళంగా మాట్లాడగలరని ఆశిస్తూ -

**- రచయిత**

# Index


**LESSON -1**

1. వర్ణమాల - Alphabet ............ **1**
2. అచ్చులు - Vowels ............ **2**
3. హల్లులు - Consonants ............ **3**
4. గుణింతాలు ............ **4**

**LESSON -2**

6. పదాల నిర్మాణం - Word formation ............ **4**
7. పలకని అక్షరాలు - Silent Letters ............ **5**

**Exercises 1 - 3** ............ **7**

**LESSON -3**

7. పలకరింపులు, అభినందనలు - Greeting ............ **8**

**Exercises** ............ **22**

**LESSON -4**

8. నిత్యం వాడుకలో ఉపయోగించే పదాలు - Words in Daily Usage ............ **23**

**Exercises** ............ **27**

**LESSON -5**

9. నిత్యజీవితంలో వాడే మరికొన్ని వాక్యాలు Some more sentences in Daily Life ............ **28**

**LESSON -6**

10. వాక్యాలలో రకాలు - Kinds of Sentences ........ 32
11. వాక్య నిర్మాణం – Construction of Sentences ........ 36
12. భాషా భాగాలు – Parts of Speech ........ 37
13. నామవాచకంలోని రకాలు – Kinds of Nouns ........ 49
**Exercises** ........ 50

**LESSON -7**

14. ఇతర భాషా భాగాలు – (Other parts of Speech) ........ 52
15. కొన్ని సంభాషణలు – (Some Conversations) ........ 54

**LESSON -8**

16. ప్రశ్నార్థక వాక్యాలు Interrogative Sentences ........ 58

**LESSON -9**

17. సహాయక క్రియలతో ప్రశ్నార్థకాలు ........ 70
Interrogative Sentences with helping verbs (Present Tense)
18. ఇంటరాగెటివ్ సెంటెన్సెస్ విత్ హెల్పింగ్ వెర్బ్ (పాస్ట్‌టెన్స్) 82
Interrogative Sentences with Helping Verbs (Past Tense)
**Exercises** ........ 93
19. సర్వనామాలు ఉపయోగించడం – Usage of some pronouns ........ 94
20. Usage of It, This, That, Those, These, Each, None, Any one మొదలైన వాటి ప్రయోగాలు ........ 98
**Exercises** ........ 102
21. వ్యావహారికంగా ఉపయోగించే పదాలు, వాక్యాలు (కలగలుపుగా) ........ 104
Words and sentences used in day to day life (Miscellaneous)

# APPENDIX


1. **Names of Groups** ........ **128**
2. **Doctors** ........ **129**
3. **Miscellaneous** ........ **130**
   Parts of the body
   Sundries
   Fruits & Vegetables
   Spices - Gems
   Animals, Insects etc.
   Instruments
   Birds
   Jewels
   Musical Instruments
   Occupations & Professions
   Diseases
   Cries of Animals
4. **Some Phobias** ........ **137**
5. **Flowers** ........ **138**
6. **Human Sciences** ........ **139**
7. **Relationships** ........ **140**
8. **Some Sounds** ........ **142**
9. **Young ones of Animals** ........ **142**
10. **Movements of Animals** ........ **143**
11. **Dwelling of Animals** ........ **143**
12. **Numerals** ........ **144**

**Key to Exercises** **147**

**LESSON -1 పాఠం - 1**

# 1. వర్ణమాల - ALPHABET

ఇంగ్లీషులో రాయడానికి ఇంగ్లీషు అక్షరాల్ని గుర్తుపట్టాలి.

కాబట్టి మొదటగా ఇంగ్లీషు అక్షరాలతో పరిచయం చేసుకుందాం.

తెలుగులో మనకి ఏ విధంగా అక్షరాలున్నాయో, ఇంగ్లీషులో కూడా అక్షరాలున్నాయి. తెలుగులోగాని, ఇంగ్లీషులోగాని కొన్ని అక్షరాలు కలిస్తే ఒక పదం అవుతుంది. కొన్ని పదాలు కలిస్తే ఒక వాక్యం అవుతుంది. ఇంగ్లీషులో అక్షరాల్ని Alphabet (ఆల్ఫబెట్) అంటారు. తెలుగులో వర్ణమాల అంటారు.

తెలుగులో అ, ఆ, ఇ, ఈ మొదలైన అక్షరాలుంటే ఇంగ్లీషులో A, B, C, D అనే అక్షరాలున్నాయి.

ఇంగ్లీషులో 26 అక్షరాలున్నాయి. ఇవి 4 రకాలు. అచ్చు వేయడానికి రెండు రకాలు, రాయడానికి రెండు రకాలు ఉన్నాయి.

**అచ్చుల్లో రకాలు**

**1. పెద్దవి :**

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

ఎ బి సి డి ఇ ఎఫ్ జి హెచ్ ఐ జె కె ఎల్ ఎమ్ ఎన్ ఓ పి క్యూ ఆర్ ఎస్ టి యు వి డబ్ల్యు ఎక్స్ వై జడ్

**2. చిన్నవి :**

*a b c d e f g h i j k l m n o p q r s t u v w x y z*

**రాతలో అక్షరాలు**

**1. పెద్దవి :**

*A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z*

**2. చిన్నవి :**

*a b c d e f g h i j k l m n o p q r s t u v w x y z*

పై 26 అక్షరాలలో 5 అచ్చులు (Vowels – వోవెల్స్), 19 హల్లులు (Consonants - కాన్సొనెంట్స్). మిగిలిన రెండు అచ్చులుగాను, హల్లులుగాను ఉపయోగపడతాయి.

A E I O U
ఎ ఇ ఐ ఓ యు
} అచ్చులు (Vowels - వోవెల్స్)

B C D E F G H J K L M N P Q R S T V X Z
బి సి డి ఇ ఎఫ్ జి ఎచ్ జె కె ఎల్ ఎమ్ ఎన్ పి క్యూ ఆర్ ఎస్ టి వి ఎక్స్ జడ్
} హల్లులు (consonants)

W Y
డబ్ల్యు వై
} రెండువిధాలుగాను (అచ్చులుగాను, హల్లులుగాను) ఉపయోగపడతాయి

## 2. అచ్చులు - VOWELS

### A

దీనిని నాలుగు రకాలుగా ఉచ్చరించవచ్చును. (అ, ఆ, ఎ, ఏ)

A (అ) (a) Bharat = భరత్
(b) Jagan = జగన్
(c) Lakshman = లక్ష్మణ్

A (ఆ) (a) Ball = బాల్ (బంతి)
(b) Tall = టాల్ (పొడవు)
(c) Call = కాల్ (పిలుచుట)

A (ఏ) (a) Cage = కేజ్ (పంజరము)
(b) Base = బేస్ (ఆధారము)
(c) Page = పేజ్ (పేజీ)

A (ఎ) (a) Any = ఎనీ (ఏదైనా)
(b) Many = మెనీ (చాలా)

### E

దీనిని మూడు విధాలుగా ఉచ్చరించవచ్చును (ఇ, ఎ, ఏ)

E (ఇ) (a) Ear = ఇయర్ (చెవి)
(b) Year = ఇయర్ (సంవత్సరము)
(c) Near = నియర్ (దగ్గర)

E (ఎ) (a) Send = సెండ్ (పంపుట)
(b) Letter = లెటర్ (ఉత్తరము)
(c) Get = గెట్ (సంపాదించు)

E (ఏ) (a) Where = వేర్ (ఎక్కడ)
(b) Begum = బేగం (ఒక పేరు)
(c) Sekhar = శేఖర్ (ఒక పేరు)

### I

దీనిని మూడు విధాలుగా పలకవచ్చును. (ఇ, ఐ, అ)

I (ఇ) (a) Pin = పిన్ (గుండుసూది)
(b) Sin = సిన్ (పాపము)
(c) Sink = సింక్ (మునిగిపోవుట)

I (ఐ) (a) Fire = ఫైర్ (మంట)
(b) Rise = రైజ్ (పైకి లేచు)
(c) Nice = నైస్ (అందమైన)

I (అ) (a) First = ఫస్ట్ (మొదటి)
(b) Shirt = షర్ట్ (చొక్కా)
(c) Firm = ఫర్మ్ (స్థిరంగా, కంపెనీ)

### O

దీనికి నాలుగు విధాలైన ఉచ్చారణ ఉంది.(అ, ఉ, ఒ, ఓ, ఆ, ఊ)

O అ (ఆ) (a) Cot = కాట్ (మంచము)
(b) Lord = లార్డ్ (ప్రభువు)
(c) Soft = సాఫ్ట్ (మెత్తని)

O ఉ (ఊ) (a) Should = షుడ్ (తప్పనిసరిగా)
(b) Food = ఫుడ్ (ఆహారము)
(c) Wood = వుడ్ (చెక్క)

O ఒ (ఓ) (a) Rope = రోప్ (త్రాడు)
(b) Hope = హొూప్ (ఆశ)
(e) Go = గో (వెళ్లు)

### U

దీనిని మూడు రకాలుగా పలకవచ్చును. (అ, ఉ, యు (యూ))

U (అ) (a) Umbrella = అంబ్రెల్లా (గొడుగు)
(b) Sun = సన్ (సూర్యుడు)
(c) Fun = ఫన్ (తమాషా)

U (ఉ) (a) Put = పుట్ (ఉంచుట)
(b) Pull = పుల్ (లాగుట)
(c) Full = ఫుల్ (నిండుగా)

U యు (యూ) (a) Urine = యూరిన్ (మూత్రము)
(b) Use = యూజ్ (ఉపయోగం)
(c) Huge = హ్యూజ్ (పెద్ద)

### W

W - (వ్) (a) Wall = వాల్ (గోడ)
(b) Work = వర్క్ (పని)
(c) Walk = వాక్ (నడచుట)

### Y

Y (య్) (a) Yawn = యాన్ (ఆవులించు)
(b) Yard = యార్డ్ (గజము, దొడ్డి)
(c) Yellow = యెల్లో (పసుపు పచ్చ)

## 3. హల్లులు - CONSONANTS

B = బ్; C = స్, క్, చ్; D = డ్, ద్;
F = ఫ్, G = జ్, గ్; H = హ్, ఆ;
J = జ్; K = క్ ; L = ల్;
M = మ్; N = న్; P = ప్,
Q = క్య్, క్వ్; R = ర్, S = స్,
t = ట్, త్; V = వ్; X = క్స్, గ్జ్;
Z = జ్.

తెలుగులో హల్లుకి అచ్చులు కలిసినప్పుడే దానిని పలక డానికి వీలవుతుంది. లేకపోతే అది ధాతువుగానే మిగిలిపోతుంది. ఇంగ్లీషులో కూడా Consonants (కాన్సొనెంట్స్ = హల్లులు) కు (వోవెల్స్ = అచ్చులు) కలిస్తేనే పలకడానికి వీలవుతుంది.

**ఉదాహరణకి :** (తెలుగులో) a) బ్ + అ = బ
b) క్ + అ = క
c) చ్ + అ = చ

అలాగే (ఇంగ్లీషులో) a) c + a / క్ + అ → క
b) t + e / ట్ + ఇ → టి
c) w + a / వ్ + అ → వ

Consonants (కాన్సొనెంట్స్–హల్లులు), Vowels (వోవెల్స్ = అచ్చులు)తో కలిసినప్పుడు ఎలా ఉచ్చరింప బడతాయో చూద్దాం.

### B

**B + (a)**
(బ్) + (అ) = బ Balwant – బల్వంత్–(ఒక పేరు)
(బ్) + (ఆ) = బా Ball – బాల్ – (బంతి)

**B + (e)**
(బ్) + (ఇ) = బి Behind – బిహైండ్ – (వెనుక)
(బ్) + (ఎ) = బె Best – బెస్ట్ – (శ్రేష్ఠమైన)

**B + (i)**
(బ్) + (ఇ) = బి Bit –బిట్– (చిన్నముక్క, కొరికెను)
(బ్) + (ఐ) = బై Bind – బైండ్ –(బంధించు)
(బ్) + (అ) = బ Bird – బర్డ్ – (పక్షి)

**B + o**
(బ్) + (ఒ) (ఓ) = బొ, బో
Bold – బోల్డ్ – (ధైర్యము గల)
(బ్) + (ఉ) (ఊ) = బు, బూ
Book – బుక్ – (పుస్తకం)
Boot – బూట్ – (బూటు)

**B + u**
(బ్) + (అ) – బ But – బట్ – (కాని)
(బ్) + (ఉ) – బు Bush – బుష్ – (పొద)
(బ్) + (ఇ) – బి Busy – బిజీ – (తొందరలో)

### C

**C + a**
(క్) +(అ) (ఆ) – కా Call – కాల్ – (పిలుచుట)
(క్) + (ఎ) (ఏ) – కే Care – కేర్ – (శ్రద్ధ)
"C" కొన్ని సందర్భాలలో 'స్' గా పలుకుతుంది.

**C + e**
(స్) + (ఎ) – సె Cell – సెల్ – (గది, ఫోను)
(స్) + (ఇ) – సి Ceramic – సిరామిక్ – (పింగాణి)

**C + i**
(స్) + (ఇ) – సి City – సిటీ – (నగరం)
(స్) + (అ) – స Circus – సర్కస్ – (సర్కస్)
(స్) + (ఐ) – సై Cite – సైట్ (చెప్పుట)

**C + o**
(క్) + (ఒ) (ఓ) – కో Coral –కోరల్ – (పగడము)
(క్) + (అ) (ఆ) – కా Cot – కాట్ – (మంచము)
College – కాలేజ్ – (కాలేజీ)

**C + u**
(క్) + (ఉ) (ఊ) – కు Could – కుడ్ – (గలిగిన)
(క్) + (యు) – క్యూ Cure – క్యూర్ – (చికిత్స)
(క్) + అ – క Cut – కట్ – (కోయుట)

## D

**D + a**

(డ్) + (అ) (ఆ) – డా Dark – డార్క్ (చీకటి)

(డ్) + (ఎ) (ఏ) – డే Day – డే (పగలు)

**D + e**

(డ్) + (ఎ) – డె Den – డెన్ (గుహ)

(డ్) + (ఇ) – డి Desire – డిజైర్ – (కోరిక)

**D + i**

(డ్) + (ఇ) – డి Dip – డిప్ (ముంచుట)

(డ్) + (ఐ) – డై Dine – డైన్(భోజనము చేయు)

(డ్) + (అ) – డ Dirt – డర్ట్ (ధూళి)

**D + o**

(డ్) + (ఒ) (ఓ) – డో Don't – డోన్ట్ – (వద్దు)

(డ్) + (ఉ) (ఊ) –డూ Do – డూ – (చేయు)

(డ్) + (ఆ) – డా Dot – డాట్ – (చుక్క)

**D + u**

(డ్) + (అ) – డ Dust – డస్ట్ – (ధూళి)

(డ్)+(యు) (యూ)–డ్యూ Duty–డ్యూటీ – (కర్తవ్యము)

B నుండి D వరకు అచ్చులు కలిపి ఏ విధంగా ఉచ్చారణ చేశామో, మిగిలిన Consonants (హల్లులు) కూడా అదే విధంగా ఉచ్చరించాలి.

## 4. గుణింతాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. Ba | Baa | Bi | Bee | |
| బ(బా) | బా | బి(బై) | బీ | |
| Be | Bu | Boo | Bi | Bo |
| బె, బే | బు | బూ | బై | బొ(బో) |
| Bow | Bam | Bah | | |
| Bou | బం | బః | | |
| బౌ | | | | |

మిగిలిన consonants కూడా ఇదే విధంగా ఉంటాయి.

**LESSON -2 పాఠం - 2**

## 5. పదాల నిర్మాణం - WORD FORMATION

మరికొన్నిసార్లు ఉచ్చారణనీ, గుణింతాల్నీ గుర్తు తెచ్చుకోండి. పదాలు ఎలా ఏర్పడతాయో చూద్దాం.

తెలుగులో "రామా" అనే పదాన్ని ఇంగ్లీషులో ఎలా రాయాలో చూద్దాం.

| | | |
|---|---|---|
| రా | మా | |
| Ra | ma | = Rama |

"R" అనేది "ర్" కి చెందుతుంది. దానికి "అ" అనే vowel (వోవెల్ = అచ్చు) కలిస్తేనే కాని పలకదు కదా ? 'a' అనే అక్షరం "అ" కీ, "ఆ" కీ కూడా రాయవచ్చు. కాబట్టి "Ra" అని రాస్తే "రా" అయింది, అలాగే "మా" అనే అక్షరానికి "మ్ + "అ" అంటే 'm' + 'a' = ma (మా) అవుతుంది. ఇప్పుడు రెండూ కలిస్తే "రామా" (Rama) అవుతుంది.

అలాగే మరికొన్ని పదాల నిర్మాణం ఎలా చేయాలో చూద్దాం.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | విశాల | – | వి | శా | ల | | |
| | | | Vi | sa | la | | |
| 2. | పద్మ | – | ప | ద్మ | | | |
| | | | Pa | dma | | | |
| 3. | కృష్ణ | – | కృ | ష్ణ | | | |
| | | | Kri | shna | | | |
| 4. | విజయవాడ | – | వి | జ | య | వా | డ |
| | | | Vi | ja | ya | wa | da |
| 5. | మచిలీపట్నం | – | మ | చి | లీ | ప | ట్నం |
| | | | Ma | chi | li | pa | tnam |
| 6. | గోపాల్ | – | గో | పాల్ | | | |
| | | | Go | pal | | | |
| 7. | చంద్రమౌళి | – | చం | ద్ర | మౌ | ళి | |
| | | | Chandra | | mou | li | |
| 8. | శేఖర్ | – | శే | ఖ | ర్ | | |
| | | | Se | kha | r | | |

9. విశ్వనాథ్ – వి శ్వ నా థ్
Vi swa na dh

10. మయూరి – మ యూ రి
Ma yu ri

11. రాజేశ్వరి – రా జే శ్వ రి
Ra je swa ri

12. రత్నమాల – ర త్న మా ల
Ra tna ma la

13. లక్ష్మణరావు – ల క్ష్మ ణ రా వు
La kshma na ra v

దీనిలో 'v' గాని 'w' గాని చివర రాయవచ్చును. ఇంగ్లీషు చివర "రావు" అని రాదు. "రావ్" అని వస్తుంది. కాబట్టి ఒక్క 'v' రాస్తే చాలు.

14. ప్రసాద్ – ప్ర సా ద్
Pra sa d

15. ప్రకాశ్ – ప్ర కా శ్
Pra ka s or (sh)

16. అనంతపూర్ – అ నం త పూ ర్
A nan ta pu r

17. చిరంజీవి – చి రం జీ వి
Chi ran jee vi

18. వెంకటేష్ – వెం క టే ష్
Ven ka te sh

19. ఆచార్య – ఆ చా ర్య
A cha rya

20. హైదరాబాద్ – హై ద రా బా ద్
Hy de ra ba d

21. వరంగల్ – వ రం గ ల్
Wa ran ga l

22. ఆంజనేయులు – ఆం జ నే యు లు
An ja ne yu lu

23. గోపీచంద్ – గో పీ చం ద్
Go pi chan d

24. చక్రవర్తి – చ క్ర వ ర్తి
Cha kra va rthi

25. నాగార్జున – నా గా ర్జు న
Na ga rju na

26. బాలక్రిష్ణ – బా ల క్రి ష్ణ
Ba la kri shna

27. సుగుణ – సు గు ణ
Su gu na

## 6. పలకని అక్షరాలు - SILENT LETTERS

పై పాఠంలో పేర్లు కాబట్టి కూడబలుక్కుని తేలిగ్గా రాశాం. కాని ఇంగ్లీషులో కొన్ని పదాలలో ఒకటి లేక రెండు అక్షరాలు పలకవు. పై విధంగా కూడబలుక్కుని రాస్తే తప్పురాయడం జరుగుతుంది. ఉచ్చారణ బాగానే ఉన్నట్లుంటుంది. పదంలో అక్షరాలు తప్పుతాయి. అంటే spelling (స్పెల్లింగ్) తప్పుతుంది. ఉదాహరణకి "టాక్" అనే పదం ఉంది. దానిని ఇంతకు ముందు చెప్పిన పద్ధతి ప్రకారం ఇంగ్లీషులో రాయాలంటే –

టా క్
ta k – అని రాస్తాము.

కాని దానిలో ఉండవలసిన అక్షరాలు "talk". అంటే దీనిలో ఉన్న "l" అనే అక్షరాన్ని పలకకూడదన్న మాట. కాని spelling (స్పెల్లింగ్) లో ఉండాలి. ఈ "l" అనే అక్షరాన్ని silent letter (సైలెంట్ లెటర్ – పలకని లేక ఉచ్చరింపబడని అక్షరం) అంటారు. ఇలాంటి silent letters (సైలెంట్ లెటర్స్ – పలకని అక్షరాలు) ఉన్న పదాల్ని గురించి పూర్తిగా తెలుసుకుందాం.

1. **"B" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**
   (a) Lamb (లామ్) = గొఱ్ఱెపిల్ల
   (b) Thumb (థమ్) = బొటనవ్రేలు
   (c) Comb (కోమ్) = దువ్వెన
   (d) Bomb (బామ్) = బాంబు

**2. "C" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Scene (సీన్) = దృశ్యము

(b) Scent (సెంట్) = పరిమళ ద్రవ్యం (అత్తరు)

(c) Science (సైన్స్) = విజ్ఞానశాస్త్రం

**3. "G" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Reign (రైన్) = పరిపాలన

(b) Sign (సైన్) = చిహ్నము, సంతకము

(c) Resign (రిజైన్) = రాజీనామా చేయడం

(d) Design (డిజైన్) = రూపకల్పన

**4. "H" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Honour (ఆనర్) = గౌరవం

(b) Hour (అవర్) = గంట

(c) Thomas (టామస్) = వ్యక్తి పేరు

**5. "K" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Knee (నీ) = మోకాలి చిప్ప

(b) Knock (నాక్) = తలుపుతట్టు; పడగొట్టు; చప్పుడు

(c) Knife (నైఫ్) = చాకు

(d) Knot (నాట్) = ముడి

(e) Knight (నైట్) = యోధుడు

(f) Knowledge (నాలెజ్) = జ్ఞానము

దీనిలో 'K', 'd' – రెండూ silent (పలకని) పదాలే.

**6. "L" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Talk (టాక్) = మాట్లాడు

(b) Walk (వాక్) = నడచుట

(c) Half (హాఫ్) = సగము

(d) Palm (పామ్) = అరచేయి (తాటి మొ॥ చెట్లు)

(e) Calm (కామ్) = నిశ్శబ్దము

(f) Folk (ఫోక్) = జన సమూహం

(g) Should (షుడ్) = తప్పక చేయాలి

(h) Would (వుడ్) = చేయబడాలి

(i)Could (కుడ్) = చేయగలుగు

(j)Psalm (సామ్) = ప్రార్థనా గీతం

దీనిలో "P", "l" రెండూ - silent (పలకని) పదాలే.

**7. "N" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Autumn (ఆటమ్) = ఆకురాలు కాలం

(b) Condemn (కండెమ్) = ఖండించు, నిందించు

(c) Hymn (హిమ్) = స్తోత్రము

(d) Column (కాలమ్) = ఒక భాగం

(e) Damn (డామ్) = శపించు

**8. "T" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Hasten (హేజెన్) = త్వరపడు

(b) Fasten (ఫాజెన్) = కట్టుట

(c) Often (ఆఫెన్) = తరుచుగా

(d) Soften (సాఫెన్) = మెత్తబడు, మెత్తబరచు

(e) Listen (లిసెన్) = వినుట

**9. "U"- silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Guard (గార్డ్) = కాపలాదారుడు

(b) Guess (గెస్) = ఊహించు

(c) Guest (గెస్ట్) = అతిథి

**10. "W" - silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) Wrong (రాంగ్) = తప్పు

(b) Answer (ఆన్సర్) = జవాబు

(c) Sword (సోర్డ్) = కత్తి

(d) Write (రైట్) = రాయడం

(e) Awe (అ) = భయము

**11. "H" - మధ్యలో ఉండి, silent (పలకని పదాలు) గా ఉన్న పదాలు :**

(a) High (హై) = ఎత్తైన

(b) Right (రైట్) = సరియైన; కుడి

(c) Fight (ఫైట్) = పోరాడుట

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Rajus+English+Easy+Speaking+Course](http://kinige.com/book/Rajus+English+Easy+Speaking+Course)**

* * *